# ప్రతిఘటన

రచన
అరికపూడి హనుమంతరావు

"అరే బ్రదర్ అది నీ జీవితానికే మచ్చ. నీతండ్రి సనాతన ఛాందసుడు పైగా పైసాపోయిందంటే ప్రాణమే పోయిందనుకుంటాడు. వెధవ డబ్బుకోసం లోకంలో పరువుప్రతిష్ఠలు పాడుచేసుకుంటారా? ధనమే శాశ్వతమని—దానికోసమే మనజీవితాన్ని గడుపుతూ దానికోసం చేయరాని పనులుచేస్తూ, మానవత్వాన్ని గోల్పోయి పశువులమల్లే బ్రతకటం—మానవజన్మకు సార్థకంకాదు. ధర్మార్థ కామమోక్షములు పురుషార్థములు గదా మరిధనార్జనం తప్పంటావేంటని అడుగుతావేమో? ఔను పురుషుడు నీతితప్పక, న్యాయంగా ధనం సంపాదించటం పురుషార్థమే! అదే బ్రదర్ కొప్పరకు ఒక్కమాట చెబుతా ...నీతండ్రికి ఏదో నీవు ఒక్కడివేగదా! దానికితోడు భగవంతుని కృప వల్ల ఇంత ఆస్తికూడా వున్నదికదా! పాపం! మీ మామగార్ని వెధవ కట్నాలకోసం ఆవ్యక్తిని ఏడ్పించటం దేనికి పైగా ముక్కుపచ్చలారని భార్యను డబ్బుతెస్తేనే మరినాయింటికిరా? లేకపోతే నాకొడుక్కి మరొక పెళ్ళిచేస్తానని పుట్టింటికి పంపేస్తారు? నీతండ్రి లోకులవిషయాల్లో అయితే న్యాయాన్యాయాలు చెబుతాడుగాని—తన స్వంతవిషయంలో న్యాయాన్యాయాలు అవసరం తనకులేదేంటి? అరే ప్రకాశ్! ఇంతకూ నీతెలివితేటలు ఏమయిపోయాయ్! నీతండ్రితో యీ విషయాన్ని గురించి ఎదురుతిరగలేక పోయావ్! పైగా బి-ఎ కూడా చదివితివే! అంతమాత్రం కామన్సెన్స్ వుండవసరంలా? నీతండ్రి యెదుట అంత దుర్బలుడవా? పైగా పాతిక సంవత్సరాలొచ్చేయి! లోకంఏమనుకుంటుందో నీకేం తెలుసు నీలాంటి నవయువక వీరులవల్ల దేశానికెంతగౌరవమో—ఆ గౌరవాన్ని నీవుతెలుసుకోలేక పిరికివాడవై నీమనోభావాలను నీతండ్రికి తర్పణంచేసి లోకానికి చెడ్డ ఆదర్శవంతుడవుగా మనోభావాలను తయారవటానికి గాదు—నీవు కాకపోయినా నీబి.ఎ డిగ్రీకన్నా తలవొంపు కలగటంలా? పైగా నాలుగోమాసం గర్భిణిగా వున్న నీ భార్యను ఇదేసమయమని ధనంతెమ్మని పుట్టింటికి వెళ్ళగొడతాడా నీతండ్రి. ఈవిషయంలో ఒకవిధంగా నీతండ్రిని వృద్ధుడని—బుద్ధి సన్నగిల్లినదని క్షమించవచ్చునుగాని ...నిన్నుమాత్రం లోకం క్షమించదు! ఈరాక్షస కృత్యానికి కారకుడవు నీవని లోకం నిన్నునిందిస్తుంది.... దుర్మార్గుడవని శంకిస్తుంది?? అరె బ్రదర్! నేనేంలోపం చేస్తున్నానని అనుకోకు? నీమనస్సులో నీవుకూడా ఆలోచించు! నీతండ్రి దారుణ హింసాకాండకు లోకం తెలియని నీసతీమణి నీగురించి ఎంత అల్లాడుతుందో నీకు తెలుసా? ఆమెనుజూచి తల్లిదండ్రులు వారిఖర్మను నిందించుకుంటూ ఏమిచేయలేక ఏలా దుఃఖిస్తున్నారో నీకుతెలుసా! ఇంతకూ ఈవిషయంలో బాధ్యత లేనివాడికిమల్లే నీవువర్తించటం—నాకేగాకుండా ప్రతిమనిషికి ఇది శోచనీయంగా వుంటుంది. ఈవిషయంలో నీతండ్రి పెంకిపట్టుమాన్పి నీసతీమణిని నీయింటికి తెచ్చుకో! లేదానీతండ్రిని ప్రతిఘటించి నీమామగారింటికే వెళ్ళు లోకంలో చిరకాలం సువర్ణాక్షరాల్లో నిలిచేవి "మంచి—చెడ్డ" కనుక నీవు దీనినిఅనుసరిస్తావా?" అని ప్రకాశరావుకు చిరకాలమిత్రుడైన ఆనంద్ సీరియస్‌గా చెప్పాడు.

అవును! నామిత్రుడు ఆనంద్ చెప్పిందల్లా అక్షరాలా నిజం! నేను నాతండ్రివద్ద దుర్బలుడనే! దేనికోసం నేను నాతండ్రివద్దవద్ద నాదుర్బలత్వం ప్రదర్శించాలి? నిజంగా యీవిందకు కారకుణ్ణినేనే ఏనాడన్నా నేను నాతండ్రివద్ద ఇది అన్యాయంఅని ఎరుగను! కాబట్టే నాతండ్రి నన్నొక అసమర్థుణ్ణిగా, చేతగాని వాజమ్మకుమల్లే జమగట్టి ఈ ఘోర కృత్యానికి పాల్పడ్డాడు. నా యీ అసమర్థతను లోకం తెలుసుకొని నన్నే నిందిస్తుంది. నాతండ్రి ధనాశాబుద్ధి వల్లేగా నాభార్యకూ....నాకూ ఎడబాటు...? నిజంగా వాళ్ల నాతండ్రికి డబ్బు దేనికియ్యాలి?

అసలు మొదట్లోనే ఖచ్చితంగా ఇంతకట్నం ఇవ్వాలని నిర్మొహమాటంగాఅడిగినట్లయితేఇప్పటికీగొడవఉండేది కాదుగదా! ఇష్టమయితే ఇచ్చేవాళ్లు లేకుంటే వూరుకొనేవాళ్లు అప్పుడేమో ఏదో చుట్టరికంకదాఅని మోమాటపడి మీఇష్టం వచ్చినట్లు కట్నం మీపిల్లకు ఇచ్చుకోండి! మేం మాత్రం అడగం అని ధనాపేక్షలేని త్యాగమూర్తికి మల్లె నా తండ్రి మాట్లాడాడు. పాపం లోగుట్టు తెలియనివారు నా తండ్రిని మహాత్ముడనుకొని వివాహం నిశ్చయించుకున్నారు ఏదో పాపం వాళ్ళతహతహకొద్దీ ఇరవై వేలరూపాయలు కట్నం ఇచ్చారు. ఇక పెండ్లిఆయిన వద్దనుండి వాళ్ళని కట్నం చాలదని, నలభై వేలు, యాభై వేలు ఇస్తామని ఎంమందివచ్చినా వారినిచేసుకోక ఏదో అయినవాళ్లుగదా! మరి కట్నంఇచ్చుకోవటం వాళ్ళకుమట్టుకు తెలియదా? అని నేనునోరెత్తి కట్నం అడగకపోతే ఇంత తక్కువకట్నం ఇచ్చి తనకు తలవంపుతెచ్చారని అనేకవిధాలా సాగించటం ప్రారంభించాడు. పాపం అప్పటికేవాళ్ళకు శక్తికిమించిన బరువుఆయిందని ఇకఏమీఇచ్చుకోలేని స్థితిలోనున్నామని ఎంత ప్రాధేయపడ్డా నా తండ్రి ఒప్పుకోక చివరకు గర్భిణిగానున్న నా భార్యను కట్నంతెస్తేనే నాఇంట్లోకి అడుగుపెట్టు అని వుట్టింటికిపంపేశాడు. నిజంగా ఏతండ్రి తన కొడుకుసౌఖ్యం నాశనంచేసి వెధవడబ్బుకోసం ఈనీచమైన పనికిపాల్పడతాడు? ఏకొడుకు యీ విధంగా జేసిన తనతండ్రిని పూలతో పూజిస్తారు. ఈరోజుల్లో వెధవడబ్బు! పాపిష్టి డబ్బును ఎవరు సంపాయించటంలేదు? శరీరాన్ని అమ్ముకొని జారిణి.. మానాభిమానాలు కోల్పోయి బ్లాక్ మార్కెట్ చేసేవాళ్లు—పరువుమర్యాదలు పాడుచేసుకొని తనను తాను మోసం చేసుకుంటున్న లంచగొండులు . చివరకు దొంగలుకూడా సంపాయిస్తున్న ఆవెధవ డబ్బుకోసం....మానవత్వాన్నే గోల్పోవటమా? ఇది మానవునకు ఎంత సిగ్గుచేటు!! తలవొంపు!!! ఒకగృహం...ఒక వూరు ఒక పట్టణం ఒక సంఘం ఒక దేశం .. బాగుపడి గౌరవంగా వుండాలంటే ఆధారం ఆబాధ్యత యువతి యువకులపైనే ఆధారపడి వుంది! నిజంగా నాలాంటివాళ్లు బ్రతకటం దేశానికే తలవొంపు? జాతికే కళంకం! భూమాతకే బరువు!

ఇంతవరకు అజ్ఞానంలోపడి నాబాధ్యత నేను మరచిపొయ్యాను నామిత్రుడు నాకు జ్ఞానకాంతిని ప్రసాదించాడు. ఇక నాకర్తవ్యాన్ని నిర్వర్తిస్తాను—నాగౌరవాన్ని . దేశ గౌరవాన్ని కాపాడతాను.

"నాన్నగారు మామయ్యకు కబురుచేయండి దాన్ని తీసుకురమ్మని"

"ఇప్పుడేం తొందర పురుడుకూడా అక్కడే పోసుకుని వస్తుంది"

"తొందరేం లేదనుకోండి? నాల్గోమాసమేగా—అంతగా పురుడు అక్కడే పోసుకోవాలంటే తొమ్మిదోనెల్లో పంపవచ్చును లెండి"

"అయితే యీనాల్గునెలల్లో ఆమెవచ్చి మనల్ని ఉద్ధరిస్తుందేంటి? పురుడుపోసుకున్నదాక అక్కడే వుండాలి? ఈలోపల మన వ్యవహారంకూడా అటో ఇటో తేలిపోతుంది—"

"వ్యవహారంవుంటే వ్యవహారం తీరుగానే వుంటుంది. కానీ అదిమాత్రం పుట్టింట్లోవుండటానికివీల్లేదు. లోకం కోడై కూస్తుంటే వినలేదనుకుంటున్నారా? రేపే దాన్ని మనయింటికి తీసుకరావాలి!"

"ఒరివెధవ! వ్యవహారం వుంటే వ్యవహారం తీర్నే వుంటుందా? ఇంతకూ యీ వ్యవహారాలన్నీ నాకోసమే ననుకున్నావా? లోకం కోడై కూస్తుంది! ఏమని కూస్తుందేమిటి? అసలు వ్యవహారం తేలిందాక దాన్ని తీసుకురాను.... దానితోటే వ్యవహారం తేలాలి!"

"మీ వ్యవహారానికి దానికి సంబంధమేమిటి నాన్నగారు? మీసంకుచిత బుద్ధికి ఆ అమాయకురాలు ఆహుతి కావల్సిందేనా? ఏమైనా సరే? మనిషిని పంపండి దాన్ని తీసుకు రావటానికి ... లేదా?"

"ఓరి భ్రష్టుడా! ఇంతవాడ వయ్యావ్? ఇదివరకుదాకా ఏమితెలియని నంగనాచిలా వుండి.... ఆరేఅబ్బి! ఇంతకూ మనల్ని చెడగొట్టటానికి ఏవరో దుర్మార్గులు నీకు నూరిపోశారు, వాళ్ళ మాటలువిని చెడిపోకు. ఇంతకూ వొక్కమాట చెబుతున్నా విను, ఈ రెండునెల్లుకూడా దాన్ని అక్కడేవుంచితే డబ్బుతోపాటు మన అమ్మాయి కూడా ఇంటికి వస్తుంది."

"ఔనునాన్నా! నేభ్రష్టుణ్ణే! ఇన్నాళ్ళ దాకా ధనం! ధనం! అని ధనంకోసం కోడల్ని పుట్టింటికి పంపేశావ్! నిర్దాక్షిణ్యంగా, గర్భవతి అని కూడా సందేహించక వాళ్ళని దుఃఖసాగరంలో ముంచావ్! ఇవన్నీ నేటిదాకా సహించినందుకు నిజంగా నేనుభ్రష్టుణ్ణే! నేడు తెలిసికోగలిగాను. వాళ్ళధనం మనకు చిల్లిగవ్వఅయినా అవసరం లేదు! మనకూ భగవంతుని దయవల్ల ఇంతఆస్థి వుంది, అనవసరంగా వెధవ డబ్బుకోసం వాళ్ళి ఏడిపించటం దేనికి? ఏమయినాసరే! నాన్నగారు మనిషిని పంపితే పంపండి—లేకుంటే నేనేవెళ్ళి తీసుకొస్తాను."

"ప్రకాశ్ నా పరువు పాడుచేయటానికి పుట్టావ్! ఈ ఆస్తిఅంతా నీకాక సంపాయించిందను కుంటున్నావా? ఈ ఆస్థిమీద నాకు సర్వాధికారంవుంది తెలుసుకో! నాఆస్థి—నేనూ కావాలనుకుంటే నేచెప్పినట్లు నడుచుకో. లేకపోతే నా ఆస్థికి నీకు సంబంధం లేదు. నాయింట్లో సగం కూడా దక్కదు. ఇదీ నేనుసొంతంగా కట్టించిందే! లోకులమాటలు నమ్మి అనవసరంగా నాతో ప్రతిఘటన సాగించక!"

"అనవసరంగా లోకులమాటలు నమ్మి అన్యాయంగా నీతో ప్రతిఘటన సాగించటంలేదు నాన్నగారు న్యాయంకోసం—పరువు మర్యాదలకోసం—నీతికోసం—అవినీతిమీద అన్యాయం మీద—సంకుచిత భావాలమీద ప్రతిఘటిస్తున్నా? నీఆస్థి నాకు అవసరంలేదు. పరువు, మర్యాదలు నీతికోసం నీవు నాతండ్రివికావని చెప్పటానికి సాహసిస్తున్నా! కన్న కుమారుని ఆనందవాహినికి అనకట్టలుకట్టే తండ్రి తండ్రికాదు. నావ్యక్తిత్వాన్ని కాపాడుకోటానికి, న్యాయంకోసం—సంఘ శ్రేయస్సుకొరకు—నేను నీఆస్తిని విన్ను విరసిస్తున్నా! క్షమించండి నాన్నగారు! నేను అక్కడకే వెళుతున్నా? మంచి రోజులువస్తే మళ్లీ కలుసుకుందాం!!"

